ప్రజారోగ్యంపై పట్టింపేదీ?

- కుళ్లిన మాంసం, పాడైన ఆహారంతోనే వంటకాలు
- తనిఖీలు శూన్యం.. నిర్వాహకుల ఇష్టారాజ్యం
- మెదక్‌లో విచ్చలవిడిగా బిర్యానీ హౌస్‌లు
- పట్టించుకోని ఫుడ్ ఇన్‌స్పెక్టర్
- జరిమానాలకే పరిమితమైన టాస్క్ ఫోర్స్ పోలీసులు, శానిటరీ సిబ్బంది

మెదక్‌లోని ఓ హోటల్‌లో కుళ్లిపోయిన చికెన్, మటన్‌ను చూపిస్తున్న మున్సిపల్ సిబ్బంది

మెదక్, మే 17 (నమస్తే తెలంగాణ): మెదక్‌కు నిత్యం వేలాది మంది ప్రజలు వివిధ ప్రాంతాల నుంచి వస్తుంటారు. వారి అవసరాలకు తగ్గట్టుగా దుకాణ సముదాయాలు, హోటళ్లు, సినిమాహాళ్లు ఉన్నాయి. పెద్ద సంఖ్యలో బిర్యానీ హోటళ్లు, బార్ అండ్ రెస్టారెంట్లు వెలిశాయి. ఇందులో రకరకాల రుచులతో వండి పెడుతున్నారు. అందుకు తగ్గట్టుగా డబ్బులు వసూలు చేస్తున్నారు. వేడి వేడిగా ఆహార పదార్థాలు అందిస్తున్నారు. అందులో కుళ్లిన మాసం, ఇతర ఆహార పదార్థాలను పెడుతున్నారు. రెండు రోజులుగా జిల్లా కేంద్రంలోని ఆయా హోటళ్లలో మున్సిపల్ శానిటరీ సిబ్బంది చేపట్టిన తనిఖీల్లో వెలుగుచూసింది. దుర్వాసన, కుళ్లిన ఆహార పదార్థాలు, పాడైన కూరలు అపరిశుభ్రంగా నిల్వ ఉంచిన పదార్థాలు ప్రజలకు పెడుతున్నట్టు గుర్తించారు. పాడైన చికెన్, మటన్ బిర్యానీ, చికెన్ లెగ్ పీస్‌లను స్వాధీనం చేసుకున్నారు. దీంతో నాలుగు రోజుల క్రితం పట్టణంలోని నక్షత్ర హోటల్‌కు జరిమానా విధించారు. గురువారం పట్టణంలోని మెదక్ బిర్యానీ సెంటర్‌లో కుళ్లిపోయిన మటన్, చికెన్ బిర్యానీలతో పాటు ఇతర ఆహార పదార్థాలు దుర్వాసన వచ్చాయి. దీంతో మున్సిపల్ సిబ్బంది ఆ సెంటర్‌ను తనిఖీ చేసి జరిమానా విధించారు.

తనిఖీలు శూన్యం.. నిర్వాహకుల ఇష్టారాజ్యం

మెదక్‌లో అనేక హోటళ్లు, బార్ అండ్ రెస్టారెంట్లు, బేకరీలు వెలిశాయి. అధికారుల తనిఖీలు లేకపోవడంతోనే నిర్వాహకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. మెదక్‌కు వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలు పట్టణంలోని పలు హోటళ్లలో భోజనం చేస్తున్నారు. కొంతమంది బిర్యానీ సెంటర్లలో మటన్, చికెన్, ఫిష్, రొయ్యలు, నాటుకోడి ఇలా రకరకాల బిర్యానీలను ఆర్డర్ చేస్తున్నారు. కానీ హోటళ్ల నిర్వాహకులు వండిన మాంసం మిగిలితే ఫ్రిజ్‌లో నిల్వ ఉంచి మరుసటి రోజు వేడి చేసి ఇస్తున్నట్టు తెలుస్తోంది. దీంతో ప్రజలు వేడిగా తెచ్చిన బిర్యానీ, ఇతర ఆహార పదార్థాలను రుచిని గుర్తించలేకపోతున్నారు. ఫ్రిజ్‌లను శుభ్రం చేయకపోవడం, మాంసంతో పాటు శాఖాహారం కూడా ఫ్రిజ్‌లో మూత పెట్టకుండా ఉంచుతున్నారన్న ఆరోపణలున్నాయి. జిల్లాలోని బార్ అండ్ రెస్టారెంట్లలో కూర్చొని మద్యం సేవించి రుచిగా ఉండే ఆహార పదార్థాలను ప్రజలు తింటుంటారు. అవి ఎలా ఉన్నా తినాల్సిందే.

జరిమానాలకే పరిమితమవుతున్న సిబ్బంది

మెదక్ జిల్లాలో రెగ్యులర్ ఫుడ్ ఇన్‌స్పెక్టర్ లేడు. ఆహార పదార్థాల అమ్మకాలు, కల్తీ వ్యాపారంపై ఒక్క కేసు నమోదు కాలేదు. అధికారులు రూ.5వేలు, రూ.10వేలో జరిమానా విధిస్తున్నారు. కుళ్లిన ఆహార పదార్థాలను నిల్వ ఉంచితే టాస్క్ ఫోర్స్ పోలీసులు, శానిటరీ సిబ్బంది జరిమానాలు వేసి చేతులు దులుపుకొంటున్నారు. ఆహారం పాడైందా లేదా అనే విషయమై శాంపిల్స్ తీసుకుని ల్యాబ్‌కు పంపించే అధికారం కేవలం ఫుడ్ ఇన్‌స్పెక్టర్‌కు మాత్రమే ఉంది.

మెదక్ మున్సిపాలిటీ అధికారులు జరిమానా విధించిన నక్షత్ర హోటల్, మెదక్ బిర్యానీ హౌస్

నేడు మిషన్ భగీరథ నీటి సరఫరా బంద్

మెదక్ మున్సిపాలిటీ, మే 17: పట్టణానికి ఆదివారం నీటి సరఫరా బంద్ చేయనున్నట్లు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి శనివారం ప్రకటనలో తెలిపారు. సింగూర్ ప్రాజెక్టు వద్ద విద్యుత్తు అంతరాయం ఏర్పడిన నేపథ్యంలో మిషన్ భగీరథ నీటి సరఫరా జరగదని, ఈ విషయంలో పట్టణ ప్రజలు సహకరించాలని కోరారు.

బాధితురాలికి ఫోన్ అప్పగింత

నిజాంపేట, మే 17: నార్లపూర్‌కు చెందిన ఎక్కల సుజాత నెల క్రితం తన గ్రామంలోనే ఫోన్‌ను పోగొట్టుకున్నది. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించగా సీఈఐఆర్ వెబ్‌సైట్ ద్వారా ఎస్సై సృజన ఫోన్‌ను వెతికిపెట్టి బాధితురాలికి శనివారం అందజేశారు.

చిట్టీ డబ్బు కట్టలేదని ఇంటికి తాళం

నర్సాపూర్, మే17: చిట్టీ డబ్బులు కట్టలేదని చిట్టీ నిర్వాహకుడు ఇంటికి తాళం వేసిన ఘటన నర్సాపూర్ మున్సిపల్ 10వ వార్డులో శనివారం జరిగింది. మున్సిపాలిటీలోని 10వ వార్డుకు చెందిన శ్రీనివాస్ చిన్న వ్యాపారవేత్త. చిట్టీ నిర్వాహకుడైన అంతారం అశోక్‌గౌడ్ వద్ద చిట్టీ వేశాడు. చిట్టీ డబ్బులు కట్టడం లేదని అంతారం అశోక్‌గౌడ్ శుక్రవారం శ్రీనివాస్ ఇంటి గేటుకు తాళం వేయడం జరిగింది. ఈ ఘటనపై కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. డబ్బుల కోసం కుటుంబాన్ని రోడ్డున పడేయడం మంచి పద్ధతి కాదని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. నర్సాపూర్ పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామాలలో చట్టవిరుద్ధంగా చిట్టీల వ్యాపారాలు జోరుగా నడుస్తున్నాయని, వాటికి ఎలాంటి చట్టబద్ధత లేదని వీటిపై అధికారులు దృష్టి పెట్టాలని పలువురు కోరారు.

వృద్ధురాలి హత్య

నర్సాపూర్, మే17: బంగారం, వెండి ఆభరణాల కోసం వృద్ధురాలిని హత్య చేసిన ఘటన నర్సాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఖాజీపేట్ శివారులో జరిగిం ది. ఎస్సై లింగం తెలిపి న వివరాల ప్రకారం.. తుజాల్‌పూర్‌కు గాలి మల్లమ్మ అదృష్యమైనట్లు ఈ నెల 13న నర్సాపూర్ పీఎస్‌లో మృతురాలి కుమారు డు గాలి శ్రీనివాస్ ఫిర్యాదు చేశా డు. శనివారం ఖాజీపేట్ శివారులోని కాల్వ లో మృతదేహం ఉందని సమాచారం అం దిం ది. ఆ మృతదేహం గాలి మల్లమ్మగా పోలీసులు గుర్తించారు. మల్లమ్మ ఒంటిపై ఉన్న బంగారం, వెండి కోసమే హతమార్చి ఉం టారని ఎస్సై తెలిపారు. మల్లమ్మను వేరేచోట చంపేసి, ఖాజీపేట్ శివారులో పడవేసి ఉంటారని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE AT MEDAK
I.A.No. 183 OF 2024
in
O.S.No. 21 OF 2006
Between:
Punna Rukmini Bai & Another ....Petitioners/D1 & D6
AND
Punna Balamani & others ...Respondents/Plaintiffs/Defendants
To,
Punna Chakrapani
S/o. Late Nagabhushanam
Age: 51 Years, occu: Business
R/o. Ramayampet (V) & (M)
District: Medak.
Whereas the above named petitioners are filed the above said delay petition along with set-aside the decree petition in O.S.No.21/06 on the file of Hon' ble Senior Civil Judge Court at Medak, against you and case is posted on **10-06-2025** for your appearance either in person or by counsel at 10.30 A.M. and file your objections if any, failing which the matter will be heard and determined in your absence.
"BY ORDER OF THE COURT"
Sd/- S.CHANDRA REDDY
ADVOCATE
MEDAK

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
FINANCIAL SERVICES
★Sharing-Properties available for Private Finance and Bank Loans around Hyderabad. Visit at KPHB Office. Ph: 7032631468.
NT-336491-All
CHANGE OF NAME
★I, Gosayi Saraswathi W/o Late Gousai Modinath R/o. H.No. 1-110, Kaveli (V), Kohir (M), Sangareddy Dist., T.G. My son namely Late Mr. Santhunath S/o. Modinath died on 10.05.2018. My late son use his name in Bank A/c as **Santhunath**, In his Aadhar **Chappala Ramachandar**, in his Death Certificate **Gosayi Santhu**. Above names belongs to one and same person only.
NT-NARSAREDDY
WANTED
★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-336370-All
గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మాజీ మంత్రులు హరీశ్‌రావు, శ్రీనివాస్‌గౌడ్‌కు ఆహ్వానం



ఆహ్వానపత్రికలు అందజేస్తున్న శ్రీగురుపీఠం చైర్మన్ శివకుమార్‌గౌడ్

శివ్వంపేట, మే 17: గూడురులో నిర్మించిన శ్రీగురుపీఠంలోని దత్తాత్రేయ మహాస్వామి, షిర్డీ సాయినాథ విగ్రహాల ప్రాణప్రతిష్ఠ జూన్ 5న గురుపీఠం ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు పీఠం చైర్మన్ శివకుమార్‌గౌడ్ తెలిపారు. విగ్రహాల ప్రతిష్ఠాపనకు మాజీ మంత్రులు తన్నీరు హరీశ్‌రావు, శ్రీనివాస్ గౌడ్‌లకు ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి, మాజీ ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డితో కలిసి ఆహ్వాన పత్రికలను శనివారం అందజేశారు.

పేదల ఆరోగ్యానికి సీఎంఆర్ఎఫ్ అండ

ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డికి మొక్క అందజేస్తున్న శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ మహేశ్

నర్సాపూర్, మే17: పేదల ఆరోగ్యానికి సీఎంఆర్ఎఫ్ అండగా నిలుస్తున్నదని ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి తెలిపారు. శనివారం బాధిత కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. పట్టణంలోని హనుమాన్ వీధికి చెందిన ఎల్లేటి శోభారాణికి రూ.60వేలు, మరొకరికి రూ.16,500 సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నయీమొద్దీన్, పట్టణ అధ్యక్షుడు భిక్షపతి, నాయకులు సత్యంగౌడ్, షేక్‌హుస్సేన్, రాజేశ్‌రావు, వినయ్, రాకేశ్‌గౌడ్, సద్దాం, విక్కీ, సమీర్, సాకేత్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన శానిటేషన్ ఇన్‌స్పెక్టర్

మున్సిపల్ కార్యాలయంలో ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ మహేశ్ నర్సాపూర్‌లోని క్యాంప్ కార్యాలయం లో ఎమ్మెల్యేను కలిశారు. మున్సిపల్ మేనేజర్ మధుసూదన్, జిల్లా గ్రంథాల య సంస్థ మాజీ చైర్మన్ చంద్రాగౌడ్, మండల అధ్యక్షుడు శేఖర్, నాయకులు శివకుమార్, సద్దాం, లక్ష్మణ్ యాదవ్, మాణయ్య, సురేశ్‌యాదవ్, శ్రీకాంత్‌రెడ్డి, ప్రసాద్‌గౌడ్ ఉన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం

సదస్సులో మాట్లాడుతున్న సివిల్ జడ్జి హేమలత

శివ్వంపేట, మే 17: చట్టాలపై ప్రతిఒక్కరూ అవగాహన పెంచుకోవాలని నర్సాపూర్ జూనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీస్ కమిటీ చైర్‌పర్సన్ ఎం.హేమలత అన్నారు. శనివారం మండలంలోని కొత్తపేటలో న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు కల్తీ విత్తనాలు ఇస్తే జరిగిన నష్టంపై కంజుమర్ ఫోరం ద్వారా నష్టపరిహారాన్ని పొందవచ్చన్నారు. చిన్నపిల్లలకు మోటార్ వాహనాలు ఇవ్వొద్దని, బాల్యవివాహాలు చేయరాదని, మద్యం సేవించి వాహనాలు నడపొద్దని సూచించారు. సమావేశంలో నర్సాపూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జి.శ్రీనివాస్‌గౌడ్, న్యాయవాది స్వరుపారాణి, లోక్‌అదాలత్ బెంచ్ మెంబర్ మధుశ్రీశర్మ, ఎంపీడీవో నాగేశ్వర్‌రావు, ఏఎస్సై సాయిలు, ఏఈవో మానిక తదితరులు ఉన్నారు.

పెద్దమ్మ జాతరలో మాజీ ఎమ్మెల్యే

చిన్నశంకరంపేట మే 17: మండలంలోని సూరారంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పెద్దమ్మ జాతరలో మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

కార్యకర్త కుటుంబానికి బీఆర్ఎస్ నాయకుల అండ



దొంతిలో కార్యకర్త కుటుంబానికి ఆర్థికసాయం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

శివ్వంపేట, మే 17: దొంతి గ్రామంలో అనారోగ్యంతో మృతిచెందిన బీఆర్ఎస్ కార్యకర్త వడ్డె శేఖర్ కుటుంబానికి మాజీ జడ్పీటీసీ పబ్బమహేశ్‌గుప్తా రూ.5 వేలు, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు చిగుళ్లపల్లి శ్రీనివాస్‌గుప్తా రూ.2 వేలు, నిత్యావసరాలు, ఉపాధ్యక్షుడు లాయక్ 25 కిలోల బియ్యం, మాజీ ఎంపీటీసీ కొదాస్‌కుమార్ 25కిలోల బియ్యం, బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు సోమగారి అనిత 50 కిలోల బియ్యాన్ని శనివారం అందజేశారు. కార్యక్రమంలో బొడ్డు సుధాకర్, గంగం నరేందర్, కొత్త శ్రీను, మహేశ్ ఉన్నారు.

పైలెట్ కుటుంబానికి ఆర్థిక సాయం

రామాయంపేట/కౌడిపల్లి, మే 17: కౌడిపల్లి మండలంలోని 108 అంబులెన్సులో డ్రైవర్‌గా పనిచేసి న వ్యక్తి గుండెపోటుతో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబానికి తోటి సిబ్బందికి శనివారం ఆర్థిక సాయం అందజేశారు. శ్రీనివాస్ మృతి చెందడంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 108 సిబ్బంది అందరూ కలిసి మృతుడి కుటుంబానికి రూ.1,57,000ల నగదును మృతుడి కుటుంబానికి అందజేశారు. ఈఎంటీలు శ్రీనివాస్‌గౌడ్, జాకబ్, దుర్గ, ప్రసాద్, నవీన్, చాంద్, పాషా, ప్రవీణ్ యా దవ్, వెంకటేశ్, రాజు, నరేశ్. రమ, నాగరాజు పాల్గొన్నారు.

31 YEARS OF EXCELLENCE IN EDUCATION
GEETHA
JR.COLLEGE, TOOPRAN
7816048227, 9394865402
SCHOOL, TOOPRAN
9490244362, 7660051132
CODE : 48227
DAY-CUM RESIDENTIAL
Admissions Open
Groups: M.P.C., Bi.P.C., M.E.C., C.E.C., IIT & JEE, NEET and EAPCET
Experienced and Qualified Faculty
Hostel Facility Available for Boys
P. Ramanjaneyulu M.Com., CORRESPONDENT
P. Usha M.A., B.Ed., CHAIRPERSON

కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి

నిజాంపేట: నందగోకుల్‌లోని కొనుగోలు కేంద్రంలో రికార్డులు పరిశీలిస్తున్న ఆర్ఐ ప్రీతి

వెల్దుర్తి: కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ బాలలక్ష్మి

పెద్దశంకరంపేటలో కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ శ్రీనివాస్

వెల్దుర్తి, మే 17: కొనుగోలు కేంద్రాల్లో వేగంగా ధాన్యం తూకం వేయాలని తహసీల్దార్ బాలలక్ష్మి అన్నారు. శనివారం వెల్దుర్తి పీఏసీఎస్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రంతో పాటు శివసాయి రైస్‌మిల్లును ఆర్ఐ నర్సింగ్‌యాదవ్‌తో కలిసి పరిశీలించారు. ధాన్యం తడిసిన ఆరబెట్టడానికి కూలీలు అవస్థలు పడుతున్నారన్నారు. వాహనాలను రైస్‌మిల్లుల వద్ద నిలువ ఉంచుకోకుండా తగినంత మేర హామాలీలను ఏర్పాటు చేసి సహకరించాలని సూచించారు.

వేగంగా ధాన్యం తూకం వేయాలి

నిజాంపేట, మే17: కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని ఆర్ఐ ప్రీతి సూచించారు. శనివారం నస్కల్, నందగోకుల్, చల్మెడ గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ఆర్ఐ సందర్శించి మాట్లాడారు. తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే గోదాంకు తరలించాలన్నారు. కేంద్రంల్లో రికార్డులు పరిశీలించారు. లారీల్లో ధాన్యాన్ని మిల్లులకు వెంటనే పంపించాలన్నారు.

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

పెద్దశంకరంపేట, మే 17: ధాన్యం కొనుగోళ్లను వేగం చేయాలని తహసీల్దార్ శ్రీనివాస్ అన్నారు. శనివారం మండలంలోని జుక్కల్, వీరోజిపల్లి, చీలపల్లి, పెద్దశంకరంపేట గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలు తనిఖీ చేశారు. ధాన్యాన్ని కొనుగోలు చేయడంతో పాటు, వెంటనే లారీల్లో నింపి రైస్‌మిల్లుకు తరలించాలన్నారు. రికార్డుల్లో వెంటనే రాసేస్తే రైతులకు డబ్బులు తొందరగా వస్తాయన్నారు.

ముగిసిన వేసవి శిక్షణా శిబిరాలు

పెద్దశంకరంపేటలో విద్యార్థులకు ధ్రువపత్రాలు అందజేస్తున్న ఎంఈవో వెంకటేశం

పెద్దశంకరంపేట, మే 17: పెద్దశంకరంపేటలోని జడ్పీహెచ్ఎస్‌లో నిర్వహిస్తున్న వేసవి ప్రత్యేక శిబిరాలు శనివారంతో ముగిశాయి. చిత్రలేఖనం, కుట్లు, అల్లికలు, నృత్యం, యోగా అంశాలపై నిర్వహించిన తరగతుల్లో పాల్గొన్న విద్యార్థులకు ధ్రువపత్రాలు అందజేశారు. ఎంఈవో వెంకటేశం, హెచ్ఎం విజయ్‌కుమార్, టీచర్ లక్ష్మణ్ పాల్గొన్నారు.

కౌడిపల్లి మండలంలో

కౌడిపల్లి, మే17: మండలంలో నిర్వహించిన వేసవి శిక్షణ తరగతుల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారని ఎంఈవో బాల్‌రాజు అన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. సత్యం, యాదగిరి, ఆంజనేయులు, కృష్ణ, కరుణాకర్, హెచ్ఎం షాజిద్ అలీ పాల్గొన్నారు.

రేణుకా ఎల్లమ్మ కల్యాణానికి ఆహ్వానం



పద్మాదేవేందర్‌రెడ్డి, తిరుపతిరెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేస్తున్న సభ్యులు

నిజాంపేట,మే17: రాంపూర్‌కు చెందిన గౌడ సంఘం సభ్యులు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డిని హైదరాబాద్‌లోని వారి స్వగృహాల్లో శనివారం కలిశారు. ఈ నెల 20న రాంపూర్‌లో రేణుకా ఎల్లమ్మకల్యాణ మహోత్సవానికి రావాలని ఆహ్వాన పత్రికలు అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ చిన్న అంజాగౌడ్, దుబ్బరాజగౌడ్, లక్ష్మణ్‌గౌడ్, రాజాగౌడ్, శివలింగంగౌడ్, కుమ్మరి శంకర్, సతంబాబు, యాదన్న తదితరులు ఉన్నారు.

మహిళా సంఘాల రుణ మళ్లింపుపై విచారణ

పాపన్నపేట, మే 17: పొడ్చాన్‌పల్లి మహిళా సంఘాల రుణాల మళ్లింపుపై శనివారం రెండో రోజు విచారణ కొనసాగింది. ఒక వైపు యూకో బ్యాంకు జోనల్ ఆఫీసు సీనియర్ మేనేజర్ అజయ్‌కుమార్ బృందంలో బ్యాంకులో వివరాలు సేకరించారు. స్వయం సహాయక బృందాల ఖాతాల స్టేంట్‌మెంట్లు, బ్యాంకు నుంచి నిధుల మళ్లింపు తీరుపై వివరాలు సేకరించారు. పూర్తి వివరాలు రావడానికి సమయం పడుతుందని బ్యాంకు వర్గాలు తెలిపాయి. మరో వైపు డీఎంజీ సీబీవో ఆడిటర్లు నాగరాజు, దత్తు, ఎనిమిది మంది సీవోలు, మహిళా సంఘాల సభ్యుల ఇంటింటికి వెళ్లి వివరాలు సేకరిస్తున్నారు. మొత్తం 39 గ్రూపులకు చెందిన 425 మంది సభ్యులతో మాట్లాడుతున్నట్లు ఏపీఎం సాయిలు తెలిపారు. పూర్తి వివరాలు తెలియడానికి సమయం పడుతుందన్నారు.

ఘనంగా సత్యంగౌడ్ పుట్టిన రోజు

నర్సాపూర్, మే17: బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, మాజీ ఎంపీటీసీ సత్యంగౌడ్ పుట్టిన రోజు వేడుకల్లో ఎమ్మెల్యే సునీతారెడ్డి సమక్షంలో శనివారం నర్సాపూర్ క్యాం పు కార్యాలయంలో జరిగాయి. ఎమ్మెల్యే కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు.

నిరక్షరాస్యులను గుర్తించాలి

పెద్దశంకరంపేట, మే 17: మహిళల్లో నిరక్షరాస్యులను గుర్తించాలని ఎంఈ వో వెంకటేశం అన్నారు. శనివారం ఐకేపీ కా ర్యాలయంలో ఉల్లాస్‌పై నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. మహిళలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే లక్ష్యమని అన్నారు. 10వ తరగతి, ఇంటర్మీడియేట్ పూర్తి చేయని వారని గుర్తించి ఓపెన్ విద్యావిధానం ద్వారా చదువు పూర్తి చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏపీఎం గోపాల్ ఉన్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

రామాయంపేట, మే 17: యోగా పరిపూర్ణమైందని, ఆరోగ్యంగా ఉండడం కోసం రోజుకు గంట అయినా యోగాసనాలు చేయాలని యోగా గురువు మద్దెల భరత్ పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని వెంకటేశ్వర కాలనీలో యోగా శిబిరం ఏర్పాటు చేశారు. చిన్నారులకు ఉచితంగా యోగా ఆసనాలను నేర్పించారు. చిన్నారులే గాకుండా పెద్దలు కూడా తమ ఆరోగ్యం కోసం యోగాసనాలను ప్రతి రోజు చేయాలన్నారు.

అకాల వర్షం.. తడిసిన ధాన్యం

చిన్నశంకరంపేట, మే 17: మెదక్ జిల్లా చిన్నశంకరంపేట మండలంలోని పలు గ్రామాల్లో శనివారం సాయంత్రం అకాల వర్షం కురిసింది. ఒక్కసారిగా ఆకాశం మేఘావృతమై వర్షం కురవడంతో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసి ముద్దయ్యింది. చేతికి అందిన పంట నేలపాలైందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం రాశులతో పాటు తూకం వేసిన సంచులు సైతం తడిసి ముద్దయ్యాయి. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేశారు.

కనీస సౌకర్యాలు లేక ఉపాధి కూలీల అవస్థలు

చిన్నశంకరంపేట, మే 17: ప్రభుత్వం ఉపాధి కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించాలని ఆదేశించినప్పటికీ మండలస్థాయి అధికారుల పర్యవేక్షణ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. శనివారం మండలంలోని కామారంలో ఉపాధి కూలీలు నీళ్లు లేక ఇబ్బందులు పడ్డారు. ఎండ తీవ్రత ఎక్కువ ఉండటంతో సేద తీరాలన్న టెంటు కూడా ఏర్పాటు చేయలేదు. నీటిని సొంతగా డబ్బాల్లో తెచ్చుకుంటున్నామన్నారు. రెండు వారాలుగా డబ్బులు ఖాతాల్లో జమ కాలేదని ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ విషయమై ఏపీవో రాజ్‌కుమార్‌ను వివరణ కోరగా పంచాయతీ కార్యదర్శులు, ఈజీయస్ సిబ్బందికి తాగునీటి సౌకర్యం కల్పించాలని సూచించామన్నారు. కూలీ డబ్బులు త్వరలోనే వారి ఖాతాలో జమ అవుతాయన్నారు.

19 నుంచి రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలు

తూప్రాన్, మే 17: తూప్రాన్ శివారులోని అల్లాపూర్ టోల్‌ప్లాజా వద్ద తెలంగాణ గురుకుల పాఠశాల, కళాశాలలో ఈనెల 19 నుంచి 21 వరకు 11వ రాష్ట్ర స్థాయి జూనియర్ బాలుర సాఫ్ట్‌బాల్ చాంపియన్ షిప్ పోటీలు నిర్వహిస్తున్నట్లు సాఫ్ట్ బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కొడిప్యాక నారాయణ గుప్తా శనివారం తెలిపారు. ఈ పోటీల్లో తెలంగాణ నుంచి దాదాపు 20 జిల్లాల జట్లు పాల్గొంటాయన్నారు. క్రీడాకారులందరికీ వసతి ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సాఫ్ట్ బాల్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు అజయ్‌కుమార్ గౌడ్. ప్రధాన కార్యదర్శి శ్యాంసుందర్ శర్మ, కోశాధికారి గోవర్ధన్ గౌడ్, సంతోష్ కుమార్, చెందా నారాయణ, గీతా జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రాజు తదితరులు పాల్గొన్నారు.